427) లలిత

ప॥ వాదులేల చదువులు వారు చెప్పినవేకాదా । వాదులేల మీమాట వారికంటే నెక్కుడా ॥

చ॥ నాలుగువేదాలబ్రహ్మ నలి నెవ్వనిసుతుడు । వాలినపురాణాలవ్యాసు డెవ్వనివాడు ।
లీల రామాయణపువాల్మీకివసిష్ఠులు । ఆలకిం చెవ్వని గొల్చి రాతడే పో దేవుడు ॥

చ॥ భారత మెవ్వనికథ భాగవతముచెప్పిన- । ధీరుడైనశుకుడు యేదేవునికింకరుడు ।
సారపుశాస్త్రాలు చూచిసన్యసించి నుడుగేటి । నారాయణనామపునాథుడే పో దేవుడు ॥

చ॥ విష్ణువాజ్ఞయని చెప్పేవిధిసంకల్ప మేడది । విష్ణుమాయని చెప్పేవిశ్వమంతా నెవ్వనిది ।
విష్ణుమయం సర్వ మనేవేదవాక్య మెవ్వనిది । విష్ణువు శ్రీవేంకటవిభుడే ఆదేవుడు ॥